


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం | 07 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


## పుర ఎన్నికల్లో లోపాలు తలెత్తొద్దు

**మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాలు పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్**

2





## కాంగ్రెస్‌ను ఆదరించి

# అండగా నిలవండి



**ఓటర్లతో మంత్రి రాజనర్సింహ ముచ్చట్లు..**

**ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరింపు..**

**సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి..**

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** అమ్మా.. బాగున్నారా.. మా ఇందిరమ్మ పాలన ఎలా ఉంది.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఓటర్లను అడుగుతూ అప్యాయంగా పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున శుక్రవారం ప్రచారానికి ..మిగతా 2లో



## ఇళ్ల పురోగతిలో వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్ రావు లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి ..మిగతా 2లో

## సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


## కాంగ్రెస్‌ను ఆదరించి అండగా నిలవండి

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం వద్ద రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. యువకుడైన అందె మోహన్ ఎన్నో సంవత్సరాలుగా మీకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాడని మరింత అభివృద్ధి చేసేందుకు అందె మోహం గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి మున్సిపాలిటీని చేతికి అందించాలని ఆయన ఓటర్లను కోరారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిమిత్తం షాద్నగర్ వచ్చిన మంత్రిని పూలతో స్వాగతం పలికారు.

## సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

మొదటి పేజీ తరువాయి...

ఆయన మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వర్తించే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శిక్షణలో, శిక్షకులు అందించే వివరాలను సమగ్రంగా తెలుసుకొని ఎన్నికల్లో విధుల్లో పాల్గొనాలని అన్నారు. సిబ్బందికి సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియను మొత్తం దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**పార సత్యవతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి**

**కోదాడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని శాసనసభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 35 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వివిధ కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసినట్లయితే అభివృద్ధి పరిపాలన కొనసాగుతుందని అన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతాయని వార్డులన్నీ అభివృద్ధి చెందుతాయని అన్నారు అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి 35 వ వార్డు అభ్యర్థి పార సత్యవతి సీతయ్య లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు . అదేవిధంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు కారుమంచి శ్రీను నాయకత్వంలో పది కుటుంబాలు కారుమంచి కొండలు ,వెంకటేశ్వర్లు, నాగరాజు ,వివిధ కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ పందిరి నాగిరెడ్డి చింతలపాటి శ్రీనివాసరావు చందు నాగేశ్వర్రావు కోట శ్రీనివాస్ సన్నీరు మురళి ,కార్యకర్తలు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పుర ఎన్నికల్లో లోపాలు తలెత్తొద్దు




**మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాలు పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** జిల్లాలో ఈనెల 11వ తేదిన మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఎన్నికల అనంతరం ఈ నెల 13 న లెక్కింపుకు సంబంధించి లెక్కింపు కేంద్రాలను పాలమూరు యూనివర్సిటీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను శు క్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవితో కలిసి పరిశీలించారు. పాలమూరు యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం లో మహబూబ్ నగర్ కార్పొరేషన్,దేవరకద్ర మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు, ఫార్మాస్యూటికల్ కళాశాల భవనం లో భూత్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కౌంటింగ్ కేంద్రం లలో కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్, సాధారణ పరిశీలకులు సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపుకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రిలను మునుముందుగా సమకూర్చాలని లెక్కింపుకు వచ్చే ఉద్యోగులు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బారికేడింగ్,టేబుల్స్ ఏర్పాట్ల చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ మురళీ మోహన్ రెడ్డి,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పురోగతిలో వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. మొదటి విడతలో 9 వేల 57 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 7 వేల 757 ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయని, మిగతా 1 వేయి 300 ఇండ్ల పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను అడిగి





తెలుసుకున్నారు. పైలెట్ గ్రామాలలో ఇండ్లను మంజూరు చేసి సంవత్సరం పూర్తయిందని, మార్చ్ 31వ తేదీ వరకు పనులు ప్రారంభించని ఇండ్లను రద్దు చేయాలని, వివిధ దశలలో ఉన్న పనులను వేగవంతం చేసి మార్చిలో ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఇసుకను సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇంకా పనులు ప్రారంభం కానీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ సరిగా లేకపోవడం, సాంకేతిక సమస్యలు, అటవీ సమస్యలు ఉన్నట్లయితే ధన దృష్టికి తీసుకురావాలని, ప్రతి వారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో బిల్లు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ మండలాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను సమర్పించాలని సూచించారు. వచ్చే వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన చేతి పంపులు, బోరు బావులు, పైప్ లైన్ల మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ప్రగతి మాది..
# విజయం కూడా మాదే



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి రెడ్డి

### వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు..

### ఎమ్మెల్యే వీర్లపల్లి పనితీరుపై ప్రశంస

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులను అమలు చేశాం... అదే అభివృద్ధి మున్సిపాలిటీ ఎన్నికలలో విజయం అందిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు.. మున్సిపాలిటీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. మహిళా సాధికారికత పేరిట రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహలక్ష్మి పథకాలు. పాలమూరు లాంటి వెనుకబడిన జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలలు, ట్రిబుల్ ఐటీ కళాశాల, ఏకీకృత పాఠశాలల నిర్మాణాలు, రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు ఇలా అన్ని రంగాలలోనూ తమ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు. అందుకే ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.

**వైద్య రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నాం..**

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం.. భవిష్యత్తులో అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం.. భవిష్యత్తులో ఏ బాధితుడు కూడా వైద్యం అందుబాటులో ఇబ్బందులు పడడం జరగదు.. అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా లక్ష్యంగా వైద్య రంగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. బాధితులు వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవ లు అందుబాటులో ఉంటాయన్నారు. వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. కంటి పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రుల ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు. గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో శ్రద్ధ చూపెడుతుందని ఇది ప్రజలు గమనించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అలవేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

### కేశంపేట శ్రీ దవలగిరి వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ దవలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో జరిగింది. శుక్రవారం భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగిన ఈ



కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విశాల దంపతులను స్వామి వారి ఆశీర్వచనాలు మరియు శాలువాతో సత్కరించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేస్తాం

### సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి ధార కవితను సిడబ్ల్యుసి చైర్మన్ అనిల్ చందర్ రావు, డిసిపిఓ ప్రవీణ్ కుమార్,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, శ్రీనివాసులు సెంట్రల్ జోన్ డీసీపీ, అదనపు డీసీపీ ఎన్ రవిలను మర్యాదపూర్వకంగా కలిసి కిడ్నాప్ గురైన బాలలకు చట్టం ద్వారా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తీర్పు తో సహాయం చేసి బాలలకు విముక్తి కలిగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్పందించిన సెంట్రల్ జోన్ డీసీపీ సంబంధిత విభాగ పోలీస్ అధికారులతో చర్చించి దర్యాప్తు వేగవంతం చేసి రక్షణ సంరక్షణలో పిల్లలకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విద్యను కార్పొరేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

### యాదాద్రి భువనగిరి జిల్లా యువజన నాయకులు గంగాపురం నవీన్ కుమార్ గౌడ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కకు పెట్టిందని యువజన నాయకులు నవీన్ కుమార్ గౌడ్ అన్నారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2026-2027 కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. జీడిపిలో 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలు పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. విద్య పేద మధ్యతరగతి వర్గాల వారికి అందని విధంగా మిగులుతుందన్నారు. ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత అసౌకర్యాల లేమి ఉండగా వాటిని తీర్చే ఉద్దేశం బిజెపి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి దారుణంగా ఉన్నాయని, కనీస సౌకర్యాలు కరువాయ్యాయి అన్నారు. నిరుద్యోగ వ్యవస్థ దేశంలో పెరిగిపోయింది అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ బడ్జెట్ అంతా విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే కుట్ర పన్నుతున్నారు అన్నారు. కావున తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న 24 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చలపాటి శివకృష్ణ



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ అంబడి కర్ర శ్రీనివాసరావు  అన్నారు శుక్రవారం 24 వ వార్డు అభ్యర్థి చెలపాటి శివకృష్ణ హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజల్ని కోరారు అదేవిధంగా వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈసందర్భంగా అభ్యర్థి చల పాటి శివకృష్ణ మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు 24 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని  అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కందరబోయిన వీరస్వామి, కందరబోయిన వేలాద్రి, రాయపూడి వెంకటనారాయణ, మైస రమేష్, అంబటి కర్ర వెంకటేష్, ఓరుగంటి పాండు, అంబటి కర్ర వెంకన్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కరివేపల్లి సుకన్య, బెతు సావిత్రి, పెద్ద ఎత్తున మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ను  వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా,పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి, రికార్డ్ రూమ్, స్టేషన్ రైటర్ రూమ్, రిసెప్షన్ సెంటర్ ఇతర విభాగాలను తనిఖీ చేసి, వాటిని తగిన విధంగా సంరక్షించుకోవాలని సూచించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాల రేటు, రోడ్డు ప్రమాదాలు, చోరీ కేసులు, నమోదైన కేసుల పురోగతి పై సీపీ ఆరా తీశారు. అధికారులు, సిబ్బంది పనితీరును మరింత మెరుగు పరుచుకుని  చేపట్టాల్సిన విధి విధానాలపై సంబంధిత స్టేషన్ ఎస్ఐ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తగిన సూచనలు చేశారు. ప్రధానంగా ప్రస్తుతం రఘునాథ్ పల్లి మండలం దాని పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో, ప్రజలను అప్రమత్తం చేసి, ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ఫారెస్ట్ సిబ్బందితో సమన్వయం చేసుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు.

ఈ సందర్భన కార్యక్రమంలో  ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రఘునాథ్పల్లి ఎస్. ఐ న రేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..

**నవీన్**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఈనెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 11వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 11వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మూల ఉదయశ్రీ  అశోక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా బిసి సంఘ నాయకులు ఎల్సోజు నవీన్ చారి కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలు 100% అమలు చేస్తారు. ఈరోజు ఒక అమ్మ, అక్క,చెల్లి అవసరానికి ఊరికి వెళ్లాలి అంటే పది రూపాయలు ఖర్చు లేకుండా బస్సు ఫ్రీ సౌకర్యం కల్పించింది ప్రజా పాలన ప్రభుత్వం , ఒక పేదోడి కడుపు నింపడానికి సన్న బియ్యం పంపిణీ చేసింది ప్రజా పాలన ప్రభుత్వం, ప్రతి ఇంటికి 200ల యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నది ప్రజా పాలన ప్రభుత్వం, పేదో డు ఇల్లు కట్టుకోలేక ఇబ్బందులు పడుతూ ఉంటే పోయిన ప్రభుత్వం చూస్తూ స్మశాన వాటికలు కట్టుకొని ఆగం చేసింద్రు కానీ ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదోడిని గుర్తించి విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం, పేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో చదువుకునే పిల్లలకు నాణ్యతమైన ఆహారము కావలసిన సౌకర్యము తో పాటు విద్యను అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు చేశారు . కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్ల ఎరోజు మోసపోలేదని అన్నారు. పోయిన ప్రభుత్వం పది సంవత్సరాలపాటు విద్యావంతులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బర్లు , గోర్లు, చాపలు పెంచుకొని తాగి తందన ఆడించినారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది చదువుకున్న వారికి ఉద్యోగ ఉపాధి  కల్పిస్తుందని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు వారి సహకారంతో మన తిరుమలగిరి పట్టణ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. వార్డు ఓటర్లు మున్సిపాలిటీ లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ గుర్తు చెయ్యి గుర్తుకు ఓటు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కిషన్, గాదరబోయిన లింగయ్య, సోమయ్య, ఉపేందర్, యువజన నాయకులు, మహిళా సంఘ నాయకురాలు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ ఫలితం ఏది

### ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సారత్రిక సమ్మె జయప్రదం చేయండి

### (సిఐటియు) మండల కన్వీనర్ ఏదుల సునీత



**నాంపల్లి, అక్షిత న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి తరుణ్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సంస్కరణ చట్టం 2025, విబిజి రాంజీ చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలకు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త స్వారత్రిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని నిరాయుదులను చేసి పెట్టుబడిదారుల పారిశ్రామికవేత్తలు కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని  కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని లేబర్ కోట్ల రద్దయ్యే వరకు ఐక్యంగా సమరసిర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు)మండల అధ్యక్షురాలు రమవత్ కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, సిర్ర మమత, యాదమ్మ, లక్ష్మమ్మ శంకరమ్మ అరుణ సైదమ్మ శోభ విజయలక్ష్మి అండాలు అంజమ్మ రజిత అనిత సైదమ్మ నాగమణి విజయలక్ష్మి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు జై కొడుతున్న వార్డు ప్రజానీకం....

### వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### వార్డు ప్రజలు నన్ను సొంత బిడ్డ వలె ఆదరిస్తున్నారు

### ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరుస్తా...

### 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పంతంగి దశరథ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పంతంగి దశరథ అన్నారు.శు క్రవారం వార్డు ప్రచారంలో భాగంగా ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ నేను కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే నా సొంత నిధులతో 14 వ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.ఇప్పటికే వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ప్రచారంలో వార్డు ప్రజలు తమ సొంత బిడ్డ వలె ఆదరించి ఆశీర్వదిస్తున్నారని ముఖ్యంగా మహిళలు, యువకులు,ఆడబిడ్డలు అండగా నిలుస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని వార్డులో ప్రతి ఇంటికి చేరవేస్తానని  తెలిపారు.త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోదాల రంగారెడ్డి,మాజీ జడ్పిటిసి రాజేష్ నాయక్,నాయకులు పాండు నాయక్,లింగంపల్లి సృజన్,వరిపల్లి శంకర్,వరిపల్లి లక్ష్మయ్య,ఉమేష్,వెంకటేష్, కృష్ణ, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి



**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలో మున్సిపల్ ఎన్నికల పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు.

ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పీఓ, ఏపీఓలకు వివరించారు.

పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు.

ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంక్ ప్యాడ్ వంటివి అనుమతించవద్దని అన్నారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్‌వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు.

అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, తహసీల్దార్ విజయ్, మునిసిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రసంగాలపై కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ఎన్నికల ప్రచారం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే, విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, వాటిని వైరల్ చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ ఘటన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పట్టణంలోని ఎంఐఎం వార్డు అభ్యర్థి, నాంపల్లి ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర గ్రూపుల్లో అసభ్యకరమైన, అవమానకరమైన, విద్వేషపూరిత పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలను ఫార్వర్డ్ చేసిన వారిపై మాత్రమే కాకుండా, అలాంటి విషయాలను ఫార్వర్డ్ చేయడానికి అనుమతించిన గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు. విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, వాటిని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అదేవిధంగా, సోషల్ మీడియా గ్రూపులు, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలలో ఎవరు అయినా అసభ్యకరమైన, అవమానకరమైన, విద్వేషపూరిత పోస్టులు, వీడియోలు, వ్యాఖ్యలు చేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రజలను కోరారు.

# మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం 5వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు, మల్లు బిక్షమా రెడ్డి, ఆయన తమ్ముడు మల్లు వెంకట్ రెడ్డి లతో పాటు 10 కుటుంబాలు, వ్యాపార కస్టమర్లు కలిపి మొత్తం 100 మంది కార్యకర్తలు, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు

ఈ సందర్భంగా ఎర్నేని బాబు మాట్లాడుతూ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని వారు కోరారుఈకార్యక్రమంలో 5,6వ వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బొలిశెట్టి రాము, తుమ్మల నాగేంద్రమ్మ కన్నయ్య, సీనియర్ నాయకులు వనపర్తి రామయ్య, బెక్కం వెంకటేశ్వర్లు, బొలిశెట్టి వెంకట్ నారాయణ, తుమ్మల గోపయ్య, తుమ్మల బాబు, నల్లాని కొండయ్య, చీకటి శ్రీను, మల్లు కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంక్యలో పాల్గొన్నారు.

# ఓటర్లతో నేరుగా భేటీ? ఎన్నికల ప్రచారంలో" మీనాక్షి "వేగం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 57 డివిజన్లలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి కొదురుపాక మీనాక్షి ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ, ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.ప్రచారంలో భాగంగా ఆమె ఓటర్ల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పుష్ప, లావణ్య, కుమారి లావణ్య తదితరులు పాల్గొని ప్రచారానికి మద్దతు తెలిపారు. ప్రచారానికి ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రజాస్వామ్య పండుగ వాతావరణంలో మున్సిపాలిటీ ఎన్నికలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# 12వ వార్డులో హస్తం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థి గుండపనేని పద్మ ప్రచారం

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తా

## అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు రామ్ రెడ్డి పాలెం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఓటు మీది అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నా అన్నారు. అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు.స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, తిపిరి శెట్టి రాజు ,పెండెం వెంకటేశ్వర్లు, చందా నిర్మల తాడేపల్లి గోవిందరావు వడ్డెం పూడి కృష్ణ ఆవుల వెంకటేశ్వరరావు ఆవుల బాబు మొక్కపాటి సైదులు వెంకటేశ్వర్లు కార్యకర్తలు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల బహుకరణ



**వరంగల్, అక్షిత బ్యూరో:** స్థానిక ఏవివి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మూకాంబికా వరంగల్ ఫౌండేషన్ ద్వారా

స్థానిక వరంగల్ వాసి వేమిశెట్టి ప్రభు కుమార్, పరీక్షా ప్యాడ్ లను బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఈ పరీక్షా ప్యాడ్ లను ఉపయోగించుకొని పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి,వాసుదేవులు, చందా శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ పాఠశాల నూతన భవన నిర్మాణం లో భాగంగా ఒక తరగతి గది నిర్మాణానికి గాను రూ. ఐదు లక్షల విరాళం అందచేసి శుక్రవారం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లను బహుకరించినందులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమం లో కుసుమ, భాగ్యరేఖ,రమేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాఫీజ్పేట్ సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

## బాలింగ్ గౌతమ్ గౌడ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ మరియు యూత్ కాలనీల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి, రోడ్డు పనుల నాణ్యతను మరియు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# సమాజమే ఆవిష్కరించబడాలి



## క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆర్పివి ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబడుతున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగినప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలువల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించ బడాలని పిలుపునిచ్చారు.

సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు భవనాలు కాదని గౌరవం సమానత్వం అవకాశాల సమన్వయమే సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, ఉపాధి ఈ మూడింటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ నేటి బాధ్యతను స్వీకరిస్తూ రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశం?అలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరించబడాలి' అన్న సందేశాన్ని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్ రజీయుద్దీన్ జహూర్ మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల స్వీకరణ


## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వెబ్ సైట్ అక్రిడిటేషన్ మాడ్యూల్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుండి సమర్పించాలని తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్ల బకాయలను వెంటనే చెల్లించాలి

## పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్ల బకాయలను ఏక మొత్తంలో చెల్లించి ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సహకార్ నగర్ బ్యాంక్ కాలనీ లో నివాసం ఉంటున్న పెన్షనర్ల ఇంటింటికీ వెళ్లి పి ఆర్ పి ఏ సభ్యత్వము ను ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు పిల్లలమర్రి కొండలరావు కొత్త శ్రీనివాసరావు హమీద్ ఎం సీతారామయ్య మల్లవరపు కాంతారావు దండా గురవయ్య కే. సైదయ్య వి జగన్ మోహన్ రావు గజేంద్రుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ యువత చదువు, క్రీడల్లో రాణించాలి



### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ,అక్షిత ప్రతినిధి:** ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్సీఏ (స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) నిధుల సహకారంతో, చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంత యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చాలనే లక్ష్యంతో రూ.75 లక్షల వ్యయంతో ఈ క్రీడా మైదానాన్ని నిర్మించినట్లు తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన యువ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఇప్పటికే ఈ ఏజెన్సీ ప్రాంతాల నుంచి పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సత్తా చాటుతున్నారని, రాబోయే రోజుల్లో మరింత మంది యువత ప్రతిభను వెలికితీయాలని ఆకాంక్షించారు. చర్ల సీఐ రాజు వర్మ నిరంతర కృషి వల్లే ఈ క్రీడా మైదానం తక్కువ సమయంలోనే అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ ప్రశంసించారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత మారుమూల ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సదుపాయాలు కల్పించడంలో ఇతర శాఖలతో సమన్వయంతో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మార్గదర్శకత్వంలో, చర్ల సీఐ రాజు వర్మ కృషితో ఈ క్రీడా మైదానం త్వరితగతిన పూర్తయిందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా క్రీడల కార్యదర్శి పరందామయ్య రెడ్డి, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ పాలనతోనే మహబూబ్‌నగర్ నగరానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకుని , దివిటిపల్లి, వీరన్న పేట ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నగర అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు దివిటి పల్లిలో అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాషెద్ ఖాన్, అనుప ఆంజనేయులు, మురళి, ఇదిరీస్, అంజి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గూటికి కొంచ శివరాజ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** దశాబ్ద కాలంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొంచ శివరాజ్ ముదిరాజ్ వారి అనుచరులతో సహా బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొంచ శివరాజ్ కు బీఆరెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు స్థానిక కార్యకర్తలు 300 మంది బీఆరెస్ తీర్థం పుచ్చుకోవడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు "ఖాన్ గ్రేస్" అరాచక పాలనలో విసుగెత్తి పోయారని ఎద్దేవా చేశారు. రానున్న జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడి, బీఆరెస్ పార్టీకి పట్టాం కడతారాని అన్నారు. ఈసందర్భంగా పార్టీ లో చేరిన కొంచ శివరాజ్ ముదిరాజ్ ను అభినందించారు. ఈసందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ, బీఆరెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండీ ప్రజా సేవకై కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక బీఆరెస్ మహిళా నాయకులు రోజా, కొంచె ప్రేమ్ కుమార్, శ్రీధర్, కిరణ్, నర్సింగ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి నిదర్శనం సీతనగరం గ్రామం

### వీరయ్య సర్పంచ్ అచ్యుత న్యూస్ మునగాల



**మునగాల, అక్షిత న్యూస్:** మునగాల మండలం సీతానగరం గ్రామంలో శాంతి భద్రతల దృశ్య గ్రామంలో పోలీస్ భరోసా కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా పోలీసులు అధికారులకు సీతానగరం గ్రామ సర్పంచ్ బాధవత్ వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. యువత క్రమశిక్షణ కలిగి,ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.గ్రామంలో ఆకతాయిలు ఎవరైనా అల్లర్లు సృష్టించి,మహిళలు వేదిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గ్రామంలోని యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని కోరారుగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మునగాల పోలీసులు... పోలీస్ కళాబృందం వారిచే సాంస్కృతిక,పాటలతో గ్రామంలో అవగాహన కల్పించడం శుభపరిణామం అన్నారు. అనంతరం మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ కి గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లపు సతీష్,మైసయ్య, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, నాగరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఖర్చులను స్పష్టంగా నమోదు చేయాలి



**మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో పోటీలో ఉండే అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో వ్యయ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులు తమ ఖర్చులను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీల కొరకు ముందస్తుగా అనుమతి పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఖర్చులను నమోదు చేసి వివరాలను నిర్దిష్ట కాలపరిమితిలో సమర్పించాలని సూచించారు. ప్రత్యేక బ్యాంకు ఖాతా నిర్వహణ, రికార్డుల సంరక్షణ, ఖర్చుల పరిమితులపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఖర్చుల పరిమితిని అధిగమించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ నోడల్ అధికారి నదీమ్ ఖుద్దుసి, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్, మాస్టర్ ట్రైనర్ ఊసన్న, ఎన్నికల విభాగం అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## 8వ వార్డులో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి షేక్ చాంద్ పాషా ముమ్మర ప్రచారం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 08 వ వార్డు కు బిఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ పడుతున్న షేక్ చాంద్ పాషా ఎన్నికల ప్రచారంలో తనదైనశైలిలో దూసుకుపోతున్నారు.వార్డులోని అన్ని వర్గాల ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొని తనకు ఓటువేసి గెలిపించవలసిందిగా కోరుతున్నారు.వార్డులో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా గతంలో వలే ఇప్పుడు కూడా అండగా ఉంటానని హామీ ఇస్తూ,గత బిఆర్ ఎస్ కేసిఆర్ ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేస్తూ మరొక్కసారి ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. 08 వ వార్డు కు చెందిన పలువురు మహిళా ఓటర్లు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఈ నెల 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026?28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.

యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్

ఐపిఆర్ తెలంగాణ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేసి ప్రగతికి చోటివ్వండి

**ఏనుగొండ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మహబూబ్‌నగర్ నగరంలోని ఏనుగొండ ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి , రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్ తో పాటు ఏనుగొండ , అప్పన్నపల్లి, ఎదిర , దివిటిపల్లి , శ్రీనివాస్ కాలనీ, పద్మావతి కాలనీ డివిజన్ లలో కార్పోరేటర్ గా పోటీచేస్తున్న పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచార హోరు కాంగ్రెస్ జోరు

**ప్రచారంలో దూసుకుపోతున్న 49వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసన్న ఆనంద్ గౌడ్**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో 49వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారు. శివాలయం, బీకే రెడ్డి కాలనీ, శేషాద్రి నగర్ తదితర ఏరియాలతో కూడిన ఈ డివిజన్ లో దాదాపు మూడు వేల ఓట్లు ఉన్నాయి. ఆనంద్ కుమార్ గౌడ్ గతంలో సుమారు ఏడాది పాటు మున్సిపల్ చైర్మన్ గా పని చేశారు. ఈ కాలంలో వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. మోడల్ వార్డుగా తీర్చి దిద్దారు. అదే ఉత్సాహంతో తొలి మేయర్ పదవి దక్కితే సీఎం రేవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కార్పొరేషన్ ను అభివృద్ధి పథంలో నడుపాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నారు.